

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు సమావేశంకు తప్పక హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, హాజరయ్యేటప్పుడు గత సమావేశంలో వచ్చిన సమస్యలపై నివేదికలు సిద్ధం చేసుకుని హాజరుకావాలని తెలిపారు.

'రెవెన్యూ'లో అవినీతి జలగలు

సోషియల్ మీడియా ద్వారా వెలుగులోకి..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రెవెన్యూలోని లంచావతారుల నిజస్వరూపం సోషియల్ మీడియా పుణ్యమా అంటూ వెలుగు చూస్తున్నాయి. స్వయంగా తహశీల్దారే పట్టాదారు పాసుపుస్తకం ఆన్‌లైన్‌లో నమోదు కోసం రూ.5వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండ్‌గా బుక్కయ్యారు. రెవెన్యూలో చోటు చేసుకుంటున్న అవినీతికి సాక్షంగా నిలించింది. స్వయంగా జిల్లా కలెక్టర్ స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించాల్సి వచ్చింది. చివరకు పెనుమూరు తహశీల్దార్ రమణిని విధుల నుండీ తొలగించి సస్పెండ్ చేశారు.




బహిరంగంగా లంచం తీసుకుంటూ సస్పెండ్ అయిన పెనుమూరు తహశీల్దార్ రమణి



పెనుమూరుకు ఇన్‌చార్జి తహశీల్దార్‌గా పూతలపట్టు తహశీల్దార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేసిన ఈవీడియో రెవెన్యూ శాఖలో ఏ స్థాయిలో లంచావతారులు పెట్రోగిపోతున్నారడానికి నిలువెత్తు సాక్షం. ఇటీవల జిల్లా సంచలనం రేపిన అక్రమ భూరిజిస్ట్రేషన్ల వ్యవహారంలో ఓ తహశీల్దార్‌తో పాటు ఇద్దరు విఆర్‌ఓలు సస్పెండ్ అయ్యారు. ఈ కేసు కోర్టులో విచారణలో ఉంది. అక్రమ భూరిజిస్ట్రేషన్ల వ్యవహారంలో కోట్లరూపాయలు రెవెన్యూ అధికారులకు ముట్టిన్నట్లు పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ఈ కేసులో ముద్దాయిలు కోర్టువిచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా గురువారం జీడి నెల్లూరు తహశీల్దార్ కార్యాలయంలోనే డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ తనవద్ద ఏకంగా లక్షా డెబైవేలు తీసుకున్నాడంటూ విఆర్‌ఒ దొరస్వామి బండబుతులు తిడుతూ గొడవకు దిగారు. తన బదిలీ రద్దు చేస్తానంటూ కోరిన చోట పోస్టింగ్ ఇప్పిస్తానంటూ జీడి నెల్లూరు డిప్యూటీ తహశీల్దార్ రూ.1,70,000వేలు డిమాండ్ చేస్తే ఫోన్‌పే ద్వారా ఇచ్చానని విఆర్‌ఒ దొరస్వామి ఆరోపిస్తున్నారు.

జిల్లాలో ఇటీవల రెవెన్యూ శాఖలో చోటు చేసుకుంటున్న వరుస సంఘటనలతో రెవెన్యూ శాఖలో ఏస్థాయిలో అవినీతి రాజ్యమేలుతోందో చెప్పకనే చెబుతున్నాయి. ఒక్క పెనుమూరు, జీడినెల్లూరే కాదు జిల్లా అంతగా ఇదే పరిస్థితి. ఏ తహశీల్దార్ కార్యాలయంలోనైనా చిన్నపాటి సంతకానికి వందో రెండు వందలో సమర్పించుకోవాల్సిందే.... ఇక ఆన్‌లైన్‌లో భూమినమోదు, భూముల సర్వే కోసం వేలాది రూపాయులు లంచంతో ఇచ్చేకోవాల్సందే అంటున్నారు. ఉదయం నుండి ప్రశాతంగా అర్జీదార్లలో నిండిపోయే తహశీల్దార్ కార్యాలయాల్లో సాయంత్రం ఆరు గంటల తరువాత బిజీబిజీగా ఉంటున్నాయి. అసలు తతంగం నడిచేది ఈ సమయంలోనే... సెటిల్మెంట్లు, బేరాలు, పంపకాలు సాయం ఆరు గంటలపైనే.... కొన్ని తహశీల్దార్ కార్యాలయాలు ఆరు గంటల తరువాత ఫైల్స్ వెరిఫికేషన్ పేరుతో తలుపులకు గడి వేసుకొని ఈ తంతు నడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రెవెన్యూశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టి పెట్రోగిపోతున్న రెవెన్యూ అధికారుల అడగాలను అరికట్టకుంటే మరింతగా రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టిన రెవెన్యూ కార్యాలయాకు రావాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు వాపోతున్నారు.



డీటీ డబ్బు తీసుకున్నాడంటూ జీడీ నెల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో గొడవ పడుతున్న వీఆర్‌ఒ దొరస్వామి

ఎంఎల్‌సి ఓట్ల చేర్పింపులో...

అధికార పార్టీ అక్రమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్ఆర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: 'పెద్దల' సభకు జరిగే ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మేధావుల ఎన్నికల ఔనత్యాన్ని దిగజార్చే విధంగా ఓట్ల చేర్పింపులోనే అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. తిరుపతి ఎంబి భవన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు, టీచర్ల ఎన్నికల్లో మేధావులు, టీచర్లు పోటీ చేసి పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా గెలుస్తున్న నేపథ్యంలో అలాంటి 'పెద్దల' సభలో ప్రజాస్వామ్యం గొంతు నొక్కేలా బిజెపి, టిడిపి, వైసిపిలు వ్యవహరిస్తున్నాయన్నారు. వాలంటరీ వ్యవస్థ నుంచి ఐఎఎస్‌ల వరకు అధికారులను ఉపయోగించుకుని నకిలీ ఓటర్లను చేర్పించిందని విమర్శించారు. దీన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులుగా తీవ్రంగా అడ్డుకుంటామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడిలో అటవీ కార్మికులు గత రెండేళ్లుగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం కార్మికుల పట్ల వివక్ష పాటిస్తూ కొందరిని రెగ్యులరైజ్ చేస్తూ, మరికొందరిని టిటిడి కార్పొరేషన్‌లో కలుపుతోందన్నారు. టిటిడి యాజమాన్యం జోక్యం చేసుకుని అందరికీ సమ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్లు పెడితే నాణ్యమైన విద్యుత్ వస్తుందని విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమల్లోకి తెస్తుందని, దీన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పాల్గొన్నారు.



తిరుపతిలో మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

వ్యకాసం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వ్యవసాయ కార్మిక సంఘం చిత్తూరు జిల్లా మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో వ్యవసాయ కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మికులపై మహాసభలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం భవిష్యత్ కార్యక్రమాలను ఆమోదించారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలు తీవ్రతరం చేయాలని మహాసభ తీర్మానించింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా చిరంజీవిమ్మ, కార్యదర్శిగా హంగేరి ఓబుల్ రాజు కమిటీ సభ్యులుగా శివకుమార్, గణేష్, అమర నారాయణ, రాజగోపాల్, వెంకటరమణ, నిర్మల, ఎన్.రాజగోపాల్‌లను ఎన్నుకున్నారు.



జిల్లా మహాసభలలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

జగనన్న క్రీడా లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగన్న క్రీడాలోగోను జెడ్పి ఛైర్మెన్ శ్రీనివాసులు గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న క్రీడా సంబరాలు పేరుతో ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జగనన్న క్రీడా సంబరాలలో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను తొలుత నియోజకవర్గ, జిల్లా, జోన్ స్థాయిలో పూర్తి చేస్తామన్నారు. డిసెంబర్ 20, 21 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు రూ.50లక్షల విలువైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ బాలాజీ, బాస్కెట్ బాల్ కోచ్ ఉదయ కుమార్, రెస్లింగ్ కోచ్ రఫి, టెన్నిస్ కోచ్ శశిధర్ పాల్గొన్నారు.



జగనన్న క్రీడాలోగోను ఆవిష్కరిస్తున్న జెడ్పి ఛైర్మెన్ శ్రీనివాసు

రేషన్ షాపు డీలర్లు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి- యాదమరి: ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్‌షాప్ డీలర్లు నిత్యావసరకులు పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని యాదమరి తహశీల్దార్ వై.చిట్టిబాబు తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో యాదమరి మండల చౌక దుకాణ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో రెండవ రూటులో రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు పంపిణీ శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ప్రజాపంపిణీ 100 శాతం వచ్చేవిధంగా డీలర్లు కషి చేయాన్నారు. ప్రతి చౌక దుకాణం పరిధిలో డీలర్లు చక్కెర, కందిపప్పుకు విధిగా డీడీలు చెల్లించాలన్నారు. అధికశాతం డీలర్లు కందిపప్పుకు డీడీలు చెల్లించడం లేదని, తద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల నుండి నిత్యావసరకులో అందడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ఎస్ఎస్ పంపిణీ చేస్తున్న బియ్యం సంబంధించిన వివరాలు బోర్డును ప్రతిచౌక దుకాణం ముందు ఏర్పాటు చేయాలన్నారు. రేషన్ షాప్ డీలర్లు బియ్యం పంపిణీ తేదీలలో వారికి కేటాయించిన సమయం లో ఖచ్చితంగా ఉండాలన్నారు. డీలర్లు నిత్యావసరకులులో అవకతవకులు పాల్పడితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివజ్యోతి, రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.



రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న తహశీల్దార్ చిట్టిబాబు

బల్క్ మిల్క్ కేంద్రాల నిర్మాణాలు పూర్తిచేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామాలలో భూహక్కులు కల్పించేందుకు స్వమిత్వ సర్వే వేగవంతం చేయాలని, శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణం నిర్ణీత కాలవ్యవధి లోపల పూర్తి చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్ అన్నారు. గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్ ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి చంద్రశేఖర్‌లు సమాధానం ఇచ్చారు. జిల్లాలో 697 గ్రామపంచాయతీలు ఉండగా 580 గ్రామపంచాయతీలకు సంపద కేంద్రాలు ఉన్నాయని, మరో 117 అవసరమని ఇందుకోసం 95మంజూరు చేయడం జరిగిందని పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా స్వమిత్వ సర్వే 101 గ్రామాలకు సంబంధించి మ్యాపులు రావడం జరిగిందని, 21 గ్రామాలకు గ్రౌండ్ ట్రూథింగ్ కంప్లీట్ అయినదని, రెండు గ్రామాలకు సంబంధించి 13 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మీ తెలిపారు. జిల్లాలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు మొత్తం 488నిర్మాణాలు చేపట్టడాలని భావించడం జరిగిందని ఇందులో 236 పూర్తిఅయ్యాయని మరో 20046 వివిధస్థాయిలలో పనులు జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్‌ఎస్‌ఈ నాగజ్యోతి, డిపిఆర్‌సి షణ్ముఖ రామ్ తెలిపారు. అలాగే జిల్లాలో 525 గ్రామ సచివాలయాలు మంజూరు కాగా 32 పూర్తి అయ్యాయని, 509 రైతు భరోసా కేంద్రాలు మంజూరు కాగా 251 పూర్తి అయ్యాయని, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లో 357 మంజూరు కాగా 92 పూర్తిఅయ్యాయని మిగిలిన వివిధస్థాయిలలో పనులు జరుగుతున్నట్లుగా పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్ణయించిన మేరకు ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ తప్పనిసరిగా క్రమం తప్పకుండా చేయాలన్నారు. అలాగే సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించి సంపదను రూపొందించాలని, ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేధం మీద దష్టిపెట్టె ప్రయత్నాలు చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే కష్టాలను గురించి అవగాహన సదస్సులను నిర్వహించి గ్రామాలకు ప్రజలకు వివరించాలని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్

గృహనిర్మాణాలను వెంటనే చేపట్టాలి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో గృహనిర్మాణాలను మరిన్ని కావాలని కోరిన ప్రదేశాలలో మంజూరు చేయడం జరిగిందని, 31 కాలనీలకు సంబంధించి ఇళ్ల నిర్మాణాలను మంజూరు చేయడం జరిగిందని ఆయా ప్రాంతాలలో వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. గురువారం జెసి జిల్లాలోని హౌసింగ్ డీఈలతో మాట్లాడుతూ జిల్లాకు తిరిగి ఇళ్లు మంజూరు అయ్యాయని, మంజూరు అయిన ఇళ్లనిర్మాణాలు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ నిర్మాణాలకు కావాల్సిన స్థలంకోసం భూసేకరణ వెంటనే చేయడం జరుగుతుందని దానిని గుర్తించాలని అన్నారు. ఇప్పటివరకు ఎవరైనా ఇంకా తమకు ఇళ్ల నిర్మాణాలు వద్దని భావిస్తూ ఉంటే వారికి సంబంధించిన వివరాలను వెంటనే పంపి జాబితా నుంచి తొలిగేటట్లు చూసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను ప్రారంభించి వెంటనే వేగవంతంగా పూర్తిచేసుకునే విధంగా తగుచర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా అడిగిన వారికి ఇళ్లనిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యం మేరకు సొంత ఇల్లు యజమానులు కావాలనుకునేవారు నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ముగించేలా చర్యలు తీసుకోవాలని జెసి జిల్లాలోని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మనాభం పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న జెసి వెంకటేశ్వర్లు

గర్భిణులకు మరింత నాణ్యమైన ఆహారం ఇవ్వాలి : కలెక్టర్



స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార్లతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమాజంలో ప్రతిఒక్కరూ బాగా ఉండాలంటే పిల్లల ఎదుగుదల ముఖ్యమని ఆ పిల్లల ఎదుగుదల బాగా రావాలంటే వారి తల్లులు తీసుకునే హారం పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సిడిఎస్‌లోని సిడిపిఓలతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా అంగన్వాడీ కేంద్రాలకు రాకుండా చాలామంది పిల్లలు బయట ఉన్నారని వారి ఆరోగ్యపరిస్థితి ఎటువంటి ఆహారం తీసుకుంటున్నారనే విషయంపై సమగ్ర విచారణ చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువమంది రిజిస్ట్రేషన్ అవుతున్నారని, పట్టణ ప్రాంతాలలో చాలా తక్కువ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని వారు సరైన ఆహారం తీసుకుంటున్నారా లేదా అని విషయం పైన సమగ్రంగా నివేదిక సమర్పించాలన్నారు. మహిళలలో జిల్లా వ్యాప్తంగా 942 మంది అనీమియా వ్యాధి గర్భిణీ స్త్రీలలో ఉందని వారికి సరైన ఆహారం ఇచ్చే విధంగా వారి ఇంటి వద్ద అంగన్వాడీ కార్యకర్త ఆశ, ఆప్రాంతం వైపు వెళ్ళినప్పుడు సిడిపిఓలు పరిశీలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి నెలా వైయస్ఆర్ కిట్ ద్వారా ఇచ్చే ఆహారంలో అవసరమైతే మరింత పోషక విలువలు ఉన్న ఆహారం లభించేటట్లు ఉంటే ఆ ఆహారాన్ని కలిపి ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ నాగశైలజాతో పాటు సిడిపిఓలు పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరాశ్రయుల వసతిగృహాన్ని ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, మెప్మా పిడి రాధమ్మ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా నిరాశ్రయులకు అందిస్తున్న సేవలను సౌకర్యాలను నిరాశ్రయులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ నిరాశ్రయులతో మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరు లేని నిరాశ్రయలు వేర్వేరు ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. వీరి కొరకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. వీరికి సపోర్ట్ సంస్థ జోసఫ్ రాజు అందిస్తున్న సేవలు, అభినందనీయమన్నారు. అనంతరం దాత రేఖ అందించిన దుప్పట్లు పంపిణీ చేసి, నిరాశ్రయులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం గోపి, వసతి గహ సిబ్బంది ప్రమీల, ప్రసన్న, బాబు పాల్గొన్నారు.



నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్

ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారు

డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణస్వామి



వెంకటాపురం గ్రామంలో పర్యటిస్తున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలే జగనన్న ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం శుభపరిణామని, ప్రజలు జగనన్నను ఆదరిస్తున్నారని డిప్యూటి సిఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎంతో పాటు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ విజయ ఏకంబరం పాల్గొన్నారు. డిప్యూటి సిఎం మాట్లాడుతూ ప్రజాదరణ చూస్తుంటే రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా 175 అసెంబ్లీ స్థానాలకు 175 స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారులతో సమస్యను గుర్తించి సమస్యకు పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశంచేసి ఆదేశించారు. కార్యక్రమానికి జెడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, తహశీల్దార్ షబ్బీర్ బాషా, ఎంపీడీఓ పార్వతమ్మ, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ కష్ణయ్య, జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సరిత గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మినరల్ డెవలప్మెంట్ నిధులు ఖర్చుచేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాకు విడుదలైన మినరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌నిధులను వేగవంతంగా ఖర్చుచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మినరల్ డెవలప్మెంట్ నిధుల వ్యయం గురించి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, సర్వశిక్ష అభియాన్, వైద్య ఆరోగ్యశాఖ డిపార్ట్మెంట్లకు మినరల్ డెవలప్మెంట్ నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులను వెంటనే ఖర్చు చేయాలన్నారు. ఒకవేళ ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల లోపల తెలపాలని ఆదేశించారు. జిల్లాలో అభివద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ నిధుల ద్వారా పలు అభివద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, డిడిమైన్స్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖరరెడ్డి, ఎస్ఎస్ ఏఈఈ మధుసూదన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం, ఆర్‌బికె ప్రారంభోత్సవం



ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్‌పురం మండలంలోని వెంకటాపురం గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రాలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయనందరెడ్డి, స్థానిక సర్పంచ్ విజయ ఏకాంబరం ఉడమల కుర్తి సర్పంచ్ చిట్టి మహేష్ కాలప్ప ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. కార్యక్రమంలో చిత్తూరు డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సరిత గురువారెడ్డి, విజయబాబు, జనార్ధన్ తహశీల్దార్ షబ్బీర్ బాష, ఎంపీడీఓ కష్ణయ్యచ మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి- యాదమరి: గ్రంథాలయ 55వ వారోత్సవాల సందర్భంగా గురువారం యాదమరి ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గిరిరాజా ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సుమారు 75 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఆర్ట్ మాస్టర్ దామోదర అచారి పర్యవేక్షించారు.

కార్వేటినగరం: విద్యార్థులు విద్యతో చిత్రలేఖనపై మక్కువ పెంచెకోవాలని విశ్రాంతి డ్రాయింగ్ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం విద్యార్థులకు చిత్రలేకన పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. గ్రంథాలయ అధికారి శంకరా బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గడప గడపకు మన ఎమ్మెల్యే'

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని దండపల్లి పంచాయతీ పరిధిలోని దండపల్లి ఎంపి రెడ్డప్పతో కలిసి గ్రామసచివాలయం గురువారం భవనాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా తెలుసుకున్నారు. అనంతరం ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. పరిపాలన వికేంద్రీకరణకు సీఎం జగన్ చిత్తశుద్ధితో ఉన్నారని, మూడు ప్రాంతాల అభివృద్ధి ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.



ఎంపి రెడ్డప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడకు హారతిస్తున్న మహిళలు

ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన

ప్రజాశక్తి- యాదమరి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు గురువారం యాదమరి ఎస్సై వి.సుమన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి అలవాట్లను పెంపొందించుకొని చెడు అలవాట్లను విడిచి పెట్టాలని సూచించారు. ప్రతిఒక్క విద్యార్థికి విద్యార్జన ప్రధానమైన వ్యాపకంగా ఉండాలన్నారు. చెడ్డ అలవాట్ల జోలికి పోకూడదని, చెడు స్నేహితులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. అలాగే వివిధ గ్రామాల నుండి పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిరాజా, విద్యా కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : ఎస్ఐ

ప్రజాశక్తి- పెద్దపంజాణి: ప్రస్తుతం సమాజంలో సైబర్ సమస్యలు ఎక్కువ అయిపోయాయని, వాటిని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పెద్దపంజాణి ఎస్ఐ స్వర్ణతేజ అన్నారు. గురువారం రాయలపేట జడ్పీ హైస్కూల్లో సైబర్‌క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ గతంలో దొంగలు ప్రత్యక్షంగా ఇళ్లలో చొరబడి ధనం దోచుకుని వెళ్లేవారని, ఇప్పుడు పరోక్షంగా మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని తెలిపారు. ఎవరూ సైబర్ నేరాల భారినపడి మోసపోకుండా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 155260 లేదా డయల్ 100 నంబర్లకు ఫోన్‌చేసి డబ్బులు పోగొట్టుకున్న విషయం ఫిర్యాదు చేయాలని అన్నారు. తమ అకౌంట్‌లో డబ్బులు పోయిన 24 గంటల లోపుగా పై తెలిపిన నంబర్లకు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రత్నమ్మ, చైర్మన్ నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని చౌడేశ్వరీ గ్రామసమాఖ్యలో వి.రామాపురం గ్రామంలో అమరనాథ్ నాయుడు అనే రైతు మామిడి తోటలో ఆర్‌డిఎస్‌ను జిల్లా రైతు సాధికార సంస్థ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ వాసు సందర్శించారు. అనంతరం అంతర్‌పంటలైన మూడు రకాల ఆకుకూరలు, జీవమతం, ఘనజీవమతంపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలన్నారు. రసాయాన ఎరువులు వాడటం వలన వాటి అవశేసాలు భూమిలో ఉండి మనం తీసుకునే ఆహారంలో మనకు తెలీకుండానే విషతుల్యం చేస్తుందన్నారు. కనుక రైతులు అందరూ ప్రకతి వ్యవసాయ రైతులుగా మారాలన్నారు. పంటకు కావల్సిన కసాయాలు వ్యవసాయ సిబ్బంది మీతోనే చేయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఎన్‌ఎఫ్‌ఏ చందు, పలమనేరు ఎంసిఆర్‌పి నాగరాజు, పిఆర్‌పి భారతి, ఐసిఆర్‌పి రమేష్, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో జరుగుతున్న అభివద్ధి పనులను కుప్పం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ పరిశీలించారు. గురువారం గాంధీనగర్‌లో నిరుపేదలకు ఇచ్చిన పక్కాగృహాల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామంలో సిమెంట్ రోడ్డు అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ప్రజాప్రతినిధులను కోరారు. వీధి దీపాలు, కాలువలు, నీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని తెలియజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు బర్కతుల్లా, గాంధీ నగర్ రమణ, రవిప్రకాష్, రామాంజి, శ్రీకాంత్, మధు, మునిశేఖర్, గోవింద్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హైజీన్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- పలమనేరు: మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల పరిశుభ్రత కోసం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో హైజీన్ కిట్లు పంపిణీ గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శిలు రఘుపతి, పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యం, పరిశుభ్రతలో హైజీన్‌కిట్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అంతే కాకుండా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పలమనేరులో కూడా అంబులెన్స్ సేవలు బ్లడ్‌టెస్ట్ ల్యాబ్లు, జనరిక్ మెడిసిన్ సెంటర్‌ను స్థాపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు తహశీల్దార్ కుప్పుస్వామి, మున్సిపల్ పరిపాలన అధికారి గోపి, శానిటరీ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికులకు కిట్లు పంపిణీ చేస్తున్న రఘుపతి

అబ్దుల్ కలాం విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇవ్వాలి

ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇవ్వాలని మండల ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జేఏసీ సభ్యులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి క్షిపిని శాస్త్రవేత్త భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నతో అనేక ప్రతిష్టాత్మక అవార్డులో అందుకున్నారు. ఇటువంటి గొప్ప వ్యక్తి భారతదేశ పౌరులకు ఆదర్శమని విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీచైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి వైస్‌ఎంపీపీ శిరీష్ రెడ్డి, సర్పంచ్ ఉమాదేవి కష్ణమూర్తి, జిల్లా మైనార్టీ నాయకులు సర్దార్, బంగారు పాల్యం ముత్తువల్లి నూర్ అహ్మద్, వెంకటగిరి ముత్తువల్లి బషీర్ సాహెబ్, మసీదు కార్యదర్శి మున్నా, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వయం సహాయ సంఘ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలు, ప్రధానమంత్రి బీమా యోజనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డిఎం శేషగిరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం ద్వారా రూ.2లక్షల ప్రమాద బీమా పథకాలను తీసుకువచ్చిందని తెలిపారు. తక్కువ రుసుం చెల్లించి బీమా పొందవచ్చునని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా ఈ పథకాలకు అర్హులని, ఈ బీమాను అందరూ పొందాలని సూచించారు. సమాజంలో ఆర్థిక అక్షరాస్యత అవసరమని డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నాబార్డ్ డిడిఎం సునీల్ మాట్లాడుతూ సాధారణ అక్షరాస్యతతో పాటు ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండడం చాలా అవసరమని తెలిపారు. ఆర్థిక డిజిటల్ లావాదేవీలు చేస్తున్న సమయంలో అప్రమత్తత అవసరమని తెలిపారు. కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దాశరథి, డిఆర్‌డిఎ ఏపిడి నాగేశ్వరరావు, ఎస్‌బిఐ ఉమామహేశ్వర రావు, బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకుల ఖాతాదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌డిఎం శేషగిరిరావు

శ్రీ బాగ్ ఒడంబడిక అమలు చేయాలి : ఎమ్మెల్యే



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేయాలని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌కు కర్నూలు న్యాయశాసన రాజధానిగా విశాఖపట్నం పరిపాలన రాజధానిగా అమరావతి శాసన రాజధానిగా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన కార్యక్రమంలో ప్రజలు జయప్రదం చేయాలన్నారు. గతంలో శ్రీ బాగ్ వడంబడిక ఏర్పడినప్పటి నుండి రాయలసీమకు అన్యాయం జరుగుతున్నదన్నారు. అనంతరం మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జయకుమార్, సర్పంచులు ఉమాదేవి, వాణి, ప్రియ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నల్లగాడు సచివాలయంలోని సదకుప్పం పంచాయతీలో గడప గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న సమాచారాన్ని విచారించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుప్రియ, గ్రామస్తులు సుమంత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలే తప్ప

పరిపాలన వికేంద్రీకరణ సరికాదు

టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు : రాష్ట్రంలో అభివద్ధి వికేంద్రీకరణ జరగాలే తప్ప పరిపాలన వికేంద్రీకరణ సరికాదని పలమనేరు నియోజకవర్గం టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో వికేంద్రీకరణకు మద్దతుగా వైసిపి నిర్వహించిన సభను వ్యతిరేకిస్తూ పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు గిరిబాబు, ఖాజాపీర్, సోమశేఖర్ గౌడు, గ్యాస్ నాగరాజు, నాగరాజు రెడ్డి తదితరులు ప్రసంగించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దిన జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలని, మూడు రాజధానుల అంశమే ఓ మిథ్యా అని దాన్ని నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు. అభివద్ధి చేతగాని ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసే కార్యక్రమమే వికేంద్రీకరణ అని దుయ్యబట్టారు. నాడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధాని సమర్థించి నేడు మాటమార్చి మడమ తిప్పడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. మూడు రాజధానులు కాదు కదా మూడు తట్ల మన్ను కూడా వేయలేరని... ఎవరో కట్టిన వాటికి రంగులేసుకోవడం తప్ప చేసిన అభివద్ధి శూన్యం మని ఎద్దేవా చేశారు. మూడు రాజధానుల అంశాన్ని మేధావులు, విజ్ఞులు, ప్రజలు, తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్‌బిసి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడు, మదన్ మోహన్, గణేష్, కోటేశ్వర్, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, సుబ్బు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

స్వచ్ఛతా సేవలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రతి గ్రామాన్ని స్వచ్చతాసేవలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముస్లిం కాలనీలో సచ్చతాసేవ్ కార్యక్రమాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా వ్యర్థాలను వీధుల్లో వేయకుండా పారిశుధ్య కార్మికులు అందించి పంచాయతీకి సహకరించాలన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్తచెదారాన్ని నిర్లక్ష్యంగా వేయడం వల్ల మురుగునీరు నిల్వచేరి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందించిన తడి, పొడి చెత్త బుట్టలో వేరు చేసిన కార్మికులకు అందించడం వల్ల పారిశుధ్యం మెరుగు అవడమే కాకుండా రోగాలు దూరమవుతుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ పారిశుధ్య మెరుగు కషి చేసి మండలాన్ని జిల్లాలో చెత్తరహిత మండలంగా అవార్డు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళీ, ఈఓపీఆర్డీ లక్ష్మీపతి, ఈవో మణి, వైసిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి హమీద్ ఖాన్, ధన్రాజ్, హరి, రఫీ, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ లతబాలాజీ

సంక్షిప్త వార్తలు

అరుణ కుమారికి కందుకూరి నవలా పురస్కారం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, ఆదర్శవిశ్రాంత ఉపాధ్యాయురాలు చిత్తూరు పట్టణానికి చెందిన ఎంఆర్. అరుణకుమారికి కడప జిల్లాకు చెందిన కవిత విద్యా సాంస్కతిక సేవా సంస్థ వారు ఆమె రాసిన కన్నీటి చేవ్రాలు నవలకు గాను కందుకూరి నవలా పురస్కారం 2022కు ప్రకటించారు. వివిధ ప్రక్రియలలో రాసిన కథలు, నవలలు, కవిత, బాల సాహిత్యంలో రచనలు చేసిన రచయిత్రులకు పురస్కారాలతో పాటు రూ.5 వేలు నగదుతో డిసెంబరు 4వ తేదీ విజయవాడలో పురస్కారం అందించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్య చౌదరి ప్రకటించినట్లు ఆమె గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరి పురస్కార ఎంపిక పట్ల సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, చిత్తూరు జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు కట్టమంచి బాలకష్ణా రెడ్డి, అధ్యక్షురాలు రామలక్ష్మి, బాలాజీ హేచరీస్ ఎండి నీరజ, తదితర రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

కఠారి దంపతులకు ఘన నివాళి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాజీ మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్ వర్థంతిని పురస్కరించుకుని మాజీ మేయర్ కఠారి హేమలత నేతృత్వంలో గురువారం గంగనపల్లి కఠారి దంపతుల సమాధుల వద్ద ఘనంగా నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం జిల్లా కార్యాలయం, నగర పాలక సంస్థకార్యాలయం లోని కఠారి దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో సేవా, అన్నదాన కారక్రమాలను నిర్వహించారు.

ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి- గంగవరం: డిప్లొమా ఇన్ అనిమల్ హస్బెండరీ కాలేజీ, శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో గురువారం గంగవరం మండలంలోని గ్రామీన పశువైద్యకేంద్రం, మేలుమోయి పరిధిలోని చిన్నమ్మానాయునిపల్లె గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 పశువులకు డిటికింగ్, 45 పశువులకు డీవర్మింగ్, 30 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బమ్మ, పలమనేరు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మోహన్ రవికుమార్, పశు వైద్య కేంద్రం గంగవరం డాక్టర్ కల్పన, గ్రామీన పశు వైద్య కేంద్రం, మేలుమోయి పశు గణన సహాయకులు ప్రవీణ్ కుమార్, భాస్కర్, మేలుమోయి ఎంపీటీసీ శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: స్థానిక పోలీస్‌స్టేషన్లో చిత్తూరు ఎస్‌ఈబి ఏఈబీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై షేక్షావలి గురువారం ద్విచక్ర వాహనాలు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో 17 ద్విచక్ర వాహనాలు వేలంపాట నిర్వహించగా 12 స్కూటర్ మాత్రమే వేలంపాట ద్వారా పాడుకున్నారని, ఐదు వాహనాలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ 12 ద్విచక్రవాహనాలకి కలిపి రూ.2,54,500లకు వేలం పాడుకోవడం జరిగిందన్నారు.

లెప్రసీ సర్వేపక్కాగా చేపట్టండి

ప్రజాశక్తి - యాదమరి: ఒక గహం కూడా తప్పిపోకుండా కుష్టువ్యాధి సర్వే నిర్వహించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ లక్ష్మీనారాయణ సూచించారు. ఈనెల 15వ తేదీ నుంచి జరుగుతున్న లెప్రసీ సర్వేను ఆయన గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని వరదరాజులపల్లి గ్రామంలో తనిఖీ చేశారు. ఆశా కార్యకర్త మహిళా ఆరోగ్య కార్యకర్త నిర్వహించిన సర్వే రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసం 5వ తేదీ వరకు ఈ సర్వే కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ప్రతి వ్యక్తిని పరీక్షించి నివేదికలు సమర్పించాలన్నారు. ప్రాథమిక దశలో కుష్టువ్యాధిని గుర్తిస్తే మాత్రలతోనే వ్యాధిని నయం చేయవచ్చని చెప్పారు. అలా లేనిపక్షంలో వ్యాధిగ్రస్తులు అవిటి వారవుతారని ఆయన హెచ్చరించారు. ఈవిషయాన్ని గహసందర్శన సమయంలో ప్రజలకు వివరించి వారి శరీరంపై ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే గుర్తించాలని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సౌందర్య, మహిళా ఆరోగ్య కార్యకర్త అపర్ణ శిల్ప, ఆశా కార్యకర్త రూబీ, వాలాంటి పేర్లు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన



సైన్స్ కాంగ్రెస్‌లో మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో స్థానిక మిట్టూరులోని విజ్ఞాన దీప్తి విద్యాసంస్థల్లో ఘనంగా సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ప్రతి విద్యార్థి తనకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు సైన్స్ ప్రదర్శనలు తోడ్పాటున అందిస్తున్నాయని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్లను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్‌లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయంద్రరావు లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్కు వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి హాసిని, పిసిఎన్ గవర్నమెంట్ హైస్కూల్ నగిరి నుండి సనత్ కుమార్, జడ్పీ హైస్కూల్ తలపలపల్లి నుండి కార్తిక, విజ్ఞాన దీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి భావన, ఏపీ ఎంఎస్ బైరెడ్డిపల్లి కౌశిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చవరంబకం నుండి విద్య, క్యాంపు ఇంగ్లీష్ పాఠశాల నుండి లాస్యాలను ఎంపిక చేశారు. జిల్లాస్థాయి సైన్స్ కాంగ్రెస్ లో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌లో తాము తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించనున్నారు.

జనరల్ న్యూస్

బాలికను కిడ్నాప్ చేసేందుకు యత్నం

నిందితులపై కేసు నమోదు

ప్రజాశక్తి- రామకుప్పం: స్నేహితులతో కలిసి పాఠశాలకు వెళ్తున్న ఓ బాలికను కిడ్నాప్ చేసేందుకు కొందరు చేసిన యత్నం విఫలమైంది. బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాలిక స్కూల్‌కి వెళుతున్న సమయంలో పక్కగ్రామమైన నీడేనేకుల చెందిన ప్రభాకర్ అతని స్నేహితుడు ప్రదీప్‌తో కలిసి బాలికను కారులో కిడ్నాప్ చేసి తీసుకెళుతుండగా గమనించిన గ్రామస్తులు వారిని వెంబడించారు దీంతో రామకుప్పం మండలంలోని ననియాల వద్ద రోడ్డుపై ఆ బాలికను, కారును వదిలేసి ప్రభాకర్, ప్రదీప్‌లు అడవిలోకి పారిపోయారు. ఇదివరకు సదరు ప్రభాకర్, అతని కుటుంబ సభ్యులు పెళ్లి సంబంధం కోసం బాలిక తల్లిదండ్రులను అడిగినట్లు సమాచారం. దీంతో బాలిక తల్లి రామకుప్పం పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బాలింత మృతి

ప్రజాశక్తి- రొంపిచెర్ల: ఒక ప్రైవేటు ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని పాలెంవీధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబసభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాలెంవీధికి చెందిన మమత (22)కు ఏడాది క్రితం వెంకటగిరికి చెందిన గౌతమ్‌తో వివాహం జరిగింది. మమత గర్భదాల్చడంతో ఆమె తల్లి మంజుల పీలేరులోని మాధవి ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. డాక్టర్ ఈనెల 16,17 తేదీలలో కాన్పు చేయాలని చెప్పడంతో 16వ తేదీ ఉదయం 8 గంటలకు ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్యులు సాధారణ కాన్పు కోసం ప్రయత్నం చేశారు. సాయంత్రం 6గంటల వరకు కాన్పు కాకపోవడంతో బిడ్డ అడ్డం తిరిగిందని ఆపరేషన్ చేయాలని డాక్టర్ సూచించారు. దీంతో ఆపరేషన్ చేయమని తల్లి మంజుల కోరింది. వెంటనే డాక్టర్లు ఆపరేషన్ చేసి ఆడబిడ్డను అప్పగించారు. తన కుమార్తె ఎలా ఉందని అడగడంతో బాగానే ఉందని, కుట్లు వేస్తున్నామని సమాధానం ఇచ్చారు. కొంత సేపటికి కుమార్తె క్షేమంగా వస్తుందని తల్లి సంతోషంగా ఎదురు చూసింది అప్పుడే సిబ్బంది మీ కుమార్తెకు ఫిట్స్‌రావడంతో మృతి చెందిందని తెలియజేశారు. అప్పటికప్పుడే హడావిడిగా అంబులెన్స్‌లో మృతదేహాన్ని వేసి ఆసుపత్రి నుంచి పంపేసినట్లు తెలిపారు. తన కుమార్తె ఆరోగ్యంగా ఉందని, ఫిట్స్ తో మరణించే అవకాశం లేదని ఏదో జరిగిందని ఆమె తల్లి విలపిస్తోంది. తన కుమార్తె మృతిపై సమగ్ర విచారణ చేస్తే వాస్తవాలు బయట పడతాయని బాధితురాలు కోరుతున్నారు.

విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం పాతపేట గ్రామంలోని పాత ఎస్సీకాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. వచ్చి పోయేదారిలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయని వాటిని సరిచేయాల్సిందిగా గ్రామంలోని లైన్‌మెన్‌ను కోరినప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టిచుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఇంటిపైన పక్కన ఉన్న విద్యుత్ తీగలు

శ్మశాన స్థలంకు హద్దులు చూపండి..

డిప్యూటీ సీఎంకు విన్నవించిన గ్రామస్తులు

ప్రజాశక్తి- గంగాధనెల్లూరు: మండలంలోని పిళ్ళారికుప్పం గ్రామానికి సంబంధించిన శ్మశాన వాటిక స్థలం కొంతమేరకు ఆక్రమణలకు గురైన కారణంతో సర్వే చేసి హద్దులు చూపించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండలానికి వచ్చినప్పుడు విన్నవించారు. ఈవిషయంగా స్పందించిన డిప్యూటీ సీఎం గంగాధరనెల్లూరు తహసీల్దార్‌కు ఆదేశాలు జారీచేశారు. దీంతో గురువారం తూగుండ్రం పంచాయతీ పిల్లారికుప్పం గ్రామాన్ని స్మశానస్థలాన్ని రెవెన్యూ అధికారులతో పాటు తహసీల్దార్ పరిశీలించారు. సర్వేయరు, వీఆర్వోలను స్మశానానికి సంబంధించిన స్థలాన్ని సర్వేచేసి హద్దులు చూపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీబాబు, మాజీ సర్పంచ్ దొరసామి మందడి, సర్వేయర్ సునీత, ఆర్ఐ చంద్రశేఖర్, విఆర్ఓ శిరీష, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



శ్మశాన స్థలం వద్ద స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 194 of 2022
O.S.No. 181 of 2022

Between :
K.Kishore Kumar....Petitioner/Plaintiff
And:
G.Anjeneyulu ....Respondent/Defendant

NOTICE TO THE RESPONDENT/ DEFENDANT

To
G.Anjaneyulu, S/o Gandikota Venkateshulu, aged about 33 years, Hindu Business, residing at D.No.2-15,Nehru Street, Bangarupalem Village,Post and Mandal, Chittoor District.

Sir, The above I.A.No.194 of 2022 filed Under Order 38 Rule 5 for attachment of the suit property and O.S.No.181 of 2022 filed by the Petitioner/Plaintiff against you and the said I.A.No. 194 of 2022, main Suit O.S.No.181 of 2022 both are posted to **24-11-2022** for your appearance before the Priciple Junior Civil Judge, Chittoor by 10-30 A.M. Hence, you are hereby informed to appear either in person or through your Advocate by **10-30 A.M on 24-11 2022** failing which the matter will be decided exparte.

Sd/ T.PURUSHOTHAM
Advocate for Petitioner/Plaintiff

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE CUM MACT,CHITTOOR
M.V.O.P. No. 96 of 2022

Between :
M.Jeevarani ...Petitioner
And:
B.Venkatesh and another ...Respondent

NOTICE TO THE 2ND RESPONDENT

To
R2.K.Ekambaram
S/o Ramachandra,
Residing at Bommepalle Village and Post,Vedurukuppam Mandal,
Chittoor District.

Sir,Please take notice that the above case M.V.O.P.No.96 /2022 posted to 21-12-2022 for your appearance. Hence you are hereby directed to appear before the said court on **21-12-2022 at 10-30 A.M,** without fail either in person or through an Advocate and to file your counter otherwise the matter will be decided expate.

Sd/- M.ANAND,
Advocate for Petitioner
Chittoor.Cell : 94403 60170